# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 104 గుంటూరు, బుధవారం 24 - 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# పెదకూరపాడు మండల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పి హనుమంతురావు







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండల పోలీస్ స్టేషన్ ను మంగళవారం సత్తెనపల్లి డిఎస్పి మెదరమెట్ల హనుమంతరావు సందర్శించారు . ముందుగా మండల ఎస్సై గిరిబాబు డిఎస్పి ని సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా డి.ఎస్.పి పలు రికార్డులను తనిఖీ నిర్వహించి , సిబ్బంది పనితీరును, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ అనే విధంగా పోలీసులు మెలగాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో సీఐ . సురేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ!




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద బ్లాక్ స్పాట్స్ ను మంగళవారం ఎస్పీ ఉమామహేశ్వర్ డిఎస్పి సిఐలతో కలిసి పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పి డిఎస్పి ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులతో ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే చరిమానా విధించడంతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలియజేశారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. అనంతరం మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఉమామహేశ్వర్ పరిశీలించారు. తొలుత ఎస్పి కు ఎస్సైలు మహమ్మద్ రఫీ, సురేష్, వినోద్ బాబులు సాదరంగా సాదరంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎస్పీ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్లో పలు కేసులకు సంబంధించి రికార్డులను ఎస్పీ ఉమామహేశ్వర్ తనిఖీ చేశారు. అనంతరం ఎస్పి మీడియా సమావేశంలో మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగిందని అన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి పోలీస్ సిబ్బందికి సూచించడం జరిగిందని ఎస్పీ చెప్పారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్స్, అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ ఉమామహేశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని పెద్దపులి మృతి..

**క్రైం కౌంటర్ న్యూస్ వెల్దుర్తి.** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు దావుపల్లి మధ్య ఈరోజు ఉదయం సుమారు ఆరు ఏడు గంటల సమయంలో రోడ్డు దాటుతున్న పెద్దపులిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో పులి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై అక్కడి ఫారెస్ట్ అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా శిరిగిరిపాడు అటవీ ప్రాంతం నుండి నుండి హైవే రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి.



## పవన్ కళ్యాణ్ తీసుకొన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపి మరియు ప్రతిపాదించిన నిర్ణయాన్ని స్వాగతించిన ఆర్య వైశ్య సంఘాల నాయకులు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 23** పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం ఆర్య వైశ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ ప్రెస్ నోట్ విడుదల చేశారు.ముందుగా పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలను మాజీ మున్సిపల్ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాధం వేశారు.అనంతరం తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు నియోజకవర్గం పెరవలి లో జరిగిన జరిగిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు (7,910 కోట్లు రూపాయలు)అమరజీవి జలధార పేరుతో శంకుస్థాపన చేసినందుకు పవన్ కల్యాణ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా మంగళగిరి లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పదవి బాధ్యతల స్వీకరణ అనే పేరుతో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కు పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టాలి అని ఆయన చేసిన ప్రతిపాదనను ఆర్య వైశ్య నాయకులు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం పెద్దలు కూడా అమరజీవి త్యాగ ఫలితాన్ని గుర్తించి పవన్ కళ్యాణ్ గారి ప్రతిపాదనను అమలు చేసి పోలవరం ప్రాజెక్టు కు పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టాలి అని అన్నారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి మరియు పొట్టి శ్రీరాములు స్మృతి వనం నకు 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించిన సందర్భంగా గతంలోనే ఆర్య వైశ్య సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వం పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సత్తెనపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాధం, ఆర్య వైశ్య చలివేంద్ర సంఘము అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు), ఆర్య వైశ్య సంఘము అద్యక్షులు అన్నం బాల సుబ్రమణ్యం , ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షులు చిల్లంచర్ల కళ్యాణ్,సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు జవ్వాజి రామోహనరావు, సత్తెనపల్లి అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ పోతుగంటి రామకోటేశ్వరరావు, సత్తెనపల్లి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు నోముల వెంకట రమణ ,వామ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, ఆర్య వైశ్య చలివేంద్ర సంఘము కోశాధికారి కనమర్లపూడి సుబ్బారావు,కమిటీ సభ్యులు నారాయణ శ్రీనివాసరావు, కాకరపర్తి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగు పద్ధతుల గురించి డాట్ సైంటిస్ట్ డా.పి.వి.సత్య రైతులకు అవగాహన సదస్సు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామం నందు డాట్ సైంటిస్ట్ డా.పి.వి.సత్య గోపాల్ రైతు సేవా కేంద్రం నందు రబీ సీజన్ లో వివిధ పంటల నందు తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు,మెరుగైన పంట సాగు పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

ముఖ్యంగా కంది పంట పూత దశలో ఉన్నందున పంట నందు ఆశించే చీడ పీడల నివారణ గురించి తెలియపరిచారు. అలాగే మంచు ప్రభావం వలన శనగ పంట సాగుకు అనుకూలంగా ఉంటుందని వివరించారు.శనగ పంట విత్తుకునే ముందు శిలీంధ్ర నాశిని మందులతో శుద్ధిచేసి ఆరబెట్టిన తర్వాత రైజోబియం కల్చర్‌ను విత్తనాలకు పట్టించాలని తెలిపారు.ఈ విధంగా చేయుట వలన పంటకు మ్నొదటి నెల వరకు ఎలాంటి తెగులు ఆశించిన వివరించారు. ఎండు తెగులు తట్టుకునే రకాలైన జె.జి.11 వంటి రకాలను సాగు చేయాలని తెలియపరిచారు.

అలాగే మ్నొక్కజొన్న పంట నందు ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు తెలియపరిచారు. అనంతరం కంది పంట ను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై.అమీర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్. కళ్యాణ్ నాయక్,ఐ.మల్లికార్జున,పి.పార్ధ సారధి,గ్రామ ఉద్యాన సహాయకులు పి.దివాకర్ కోటయ్య,గ్రామ పెద్దలు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## మర్కస్ మసీదు సెంటర్ వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు వినతి



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** చీరాల: చీరాల పట్టణంలోని మర్కస్ మసీదు సెంటర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని చీరాల ముస్లిం కమిటీ సభ్యులు మున్సిపాలిటీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ పట్టణ ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రటరీ శ్రీ సయ్యద్ బాషా గారు మరియు సీనియర్ నాయకులు శ్రీ షేక్ బాజీషరీఫ్ గారు హాజరై, స్థానిక ప్రజల భద్రత దృష్ట్యా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు అత్యవసరమని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.మర్కస్ మసీదు పరిసర ప్రాంతంలో పాఠశాల విద్యార్థులు, వృద్ధులు, మహిళలు అధికంగా రాకపోకలు సాగిస్తుండటంతో వాహనాల వేగ నియంత్రణ అవసరమని వారు వివరించారు. ప్రజల సమస్యలపై సానుకూల స్పందన చూపిన మున్సిపాలిటీ చైర్మన్ గారు, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ ప్రతినిధులు, టీడీపీ నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

### అన్న సమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం



**గోకవరం డిశంబర్ 24 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** కోరుకొండ గ్రామంలోని శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు పురస్కరించుకొని, మంగళవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు, అనంతరం ఆలయంలో స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయమన్నారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం, మూడు నియోజకవర్గాల్లో విద్యా ,వైద్య, ఆర్థిక పరంగా సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయడం కోసం రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బిజెపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా ఖో ఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థులు ఎంపిక




**క్రైం కౌంటర్ కారంపూడి** ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీనియర్ పురుషులు మరియు మహిళా ఖో ఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9వ తరగతి చదువుచున్న పాశం శివమణి 8వ తరగతి చదువుచున్న పొన్నపుల కళ్యాణి లు సీనియర్ ఖో ఖో మహిళా జట్ల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరిబాబు తెలిపారు. వీరు ఈ నెల 24 నుండి 26 వరకు కృష్ణా జిల్లా గుడివాడ లో జరిగే అంతరంజిల్లాల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్య తెలియజేశారు.మంగళవారం పాఠశాల లో విద్యార్థుల కు జరిగిన అభినందన సభ లో ఉపాధ్యాయులు వాల్యా నాయక్, హనుమంతురావు, నిర్మల, అబ్దుల్ రఫి, బలరాం, సీతామహాలక్ష్మి, కిరణ్ కుమారి, రెడ్ అంకయ్య, పెద్దబ్బాయ్, అపర్ణ, అనుపమ, సంధ్యారాణి లు మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## పల్నాడు జిల్లా అభివృద్ధి రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** నరసరావుపేట కలెక్టరేట్ లో జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన పల్నాడు జిల్లా అభివృద్ధి రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,



కలెక్టర్ కృత్తికా శుక్లా , ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి , చదలవాడా అరవింద బాబు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు క్రోసూరు** క్రోసూర్ సిపిఐ శాఖ సమావేశం క్రోసూరు గ్రామంలో బేడ బుడగ జంగాల కాలనీలో సిపిఐ శాఖ కార్యదర్శి పసుపులేటి యాదగిరి మాట్లాడుతూ సిపిఐ సభ్యులు సభ్యత్వ నమోదు మరియు క్రోసూరులో నాలుగు రోడ్ల 26బి12.25 ఉదయం 11 గంటలకు సిపిఐ శతవత్సల కార్యక్రమంలో జండా ఆవిష్కరణలో సిపిఐ కార్యకర్తలు సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో క్రోసూరు మండలం సిపిఐ పోదుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ శతవత్సల కార్యక్రమంలో 26 12 2025 ఉదయం 11 గంటలకు కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేయాలని ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు సిపిఐ కార్యకర్తలు సభ్యులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు

## సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

### ఘనంగా నిర్వహించిన ఫాదర్ అనిల్ కుమార్

**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి దివాకర్** కారంపూడి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఫాదర్ అనిల్ కుమార్ సందేశమిచ్చారు. అనంతరం చిన్నారులు వేషదారణ, క్రిస్మస్ పాటల అందరిని అలరించాయి. కారంపూడి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పండుగ వాతావరణం చోటూ చేసుకుంది. ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తు సూచించిన శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలం అన్నారు. అనంతరం కేకుని కట్ చేసి అందికి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిప్ గెస్ట్



గా ఫాదర్ శేఖర్, సిస్టర్స్ మరిసమ్మ, సుజిత, స్కూల్ ప్రిన్సిపాల్ బినోమా, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు, తల్లిదండ్రులు, స్కూల్ కొరియోగ్రాఫర్స్ శ్రీను మాస్టర్, దివాకర్ మాస్టర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మత సమ్మేళనం మన భారతదేశం



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ప్రపంచానికి పరమత సహనాన్ని, ధర్మాచరణనూ అందించిన మహోన్నత వేదిక. మన మతాన్ని పాటిద్దాం.. పరమతాన్ని, ప్రతి మతాన్నీ గౌరవిద్దాం. రేపటి తరానికి ఐకమత్యం, నిజాయితీ, క్రమశిక్షణను ముందు మనం పాటించి.. వారికి నేర్పిద్దాం.ప్రతి సంవత్సరం లాగే హుస్సేన్ నగరం గ్రామం క్రైస్తవ సోదరీ సోదరీమణులకు గ్రామంలో గల 140 కుటుంబాలకు ఎన్ఆర్ఐ మాగులూరి భానుప్రకాష్ సహకారంతో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి స్వీట్స్ బాక్స్ పంపిణీ చేశారు

## డ్రైనేజ్ వాటర్ రోడ్డు మీదకు వస్తుందని ధర్నా





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు గ్రామంలోని లగడపాడు వెళ్లే రోడ్డులో శివాలయం దగ్గర డ్రైనేజ్ వాటర్ రోడ్డు మీదకి వస్తుందని డ్రైనేజ్ అంతా ఎన్నో రోజుల నుండి అక్కడినుండి మసీదు వైపు ప్రవహిస్తుందని మంగళవారం పెదకూరపాడు ముస్లింలు ధర్నాకు దిగారు రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు అనంతరం పంచాయతీ సిబ్బంది హామీతో ధర్నా విరమించారు పోలీసులు ఏఎస్ఐ రాంజీ నాయక్, హెడ్ కానిస్టేబుల్ యానాది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించారు

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఆంజనేయులు .!!




పెద్దవడుగురు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 23 రిపోర్టర్ సి. రాము :పెద్దవడుగురు బాయ్స్ హాస్టల్ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు, విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, చట్టాలు, సైబర్ నేరాలు,గంజాయి వ్యసనాల వల్ల కలిగే నష్టాలు అనర్తలపై అవగాహన కల్పించారు. చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం మెప్మా పిడి శ్రీహరి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వర్లు లు ముఖ్య అతిథులుగా పాల్గొని సెమీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభువు యేసుక్రీస్తు మనుషులను ధర్మశాస్త్రం ప్రకారం జీవించేలా చేయటానికి భూలోకంలో జన్మించినట్లు చెప్పారు. ప్రేమ, శాంతి, కరుణ వంటి వాటిని ప్రజలకు తెలియజేసి సన్మార్గంలో నడిపించాలన్నదే బైబిల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు తెలియజేశారు. ప్రభు యేసు క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం సంతోష్, సి ఓ లు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలు-బిషప్ జయప్రకాష్






క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారిచే. సోమవారం. న సాయంత్రం. గంటలకు. హై టీ సెమీ క్రిస్మస్ వేడుక గౌరవనీయులు. కొడాలి విజయ్. ( ప్రొఫెసర్) క్రైస్తవ నాయకులు. ఆధ్వర్యంలో %ు% ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్షి కార్పొరేషన్ చైర్మన్. గౌరవనీయులు. ఎ.శేఖర్ %ు% బృందం వారి అధ్యక్షతన. కార్యక్రమం జరిగినది. వేదిక:ఏ ప్లస్.కన్వెన్షన్ హాల్.లద్దిపేట. విజయవాడ. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లో ఉన్న అన్ని జిల్లాలలో బిషప్పులు మత పెద్దలు. దైవజనులు దైవ సేవకురాళ్లు. విస్తృతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగీతం పాటలు క్రిస్మస్ స్కిట్లు యాక్షన్ సాంగ్స్ ప్రదర్శన జరిగినాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతూ పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి ఇంకా ముమ్మందు ఎన్నో కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం ద్వారా జరిగిస్తామని తెలియజేస్తూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సేవ చేస్తున్న దైవజనులకు సుమారుగా 8427. మందికి 50 కోట్లు. పెండింగ్ లో ఉన్నటువంటి గౌరవ వేతనం విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం కొరకు పాలన కొరకు అధికారుల కొరకుఅందరూ ప్రార్థనలు చేయాలని కోరారు. మరియు మైనార్టీ మంత్రివర్యులు. గౌరవనీయులు ఫరో క్ క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఏపీ స్టేట్ ఆనర్ బు ల్ చీఫ్ అడ్వైజర్. రెవ : ఫాదర్ ఇన్నయ్య బెల్లంకొండ.%ు%. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ సెక్రెటరీ. రెవ.జి. ప్రకాష్. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్. రెవ: పులి నతానేయులు ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఆఫీసర్. డాక్టర్.శ్రీనివాసరావు వడ్లమూడి. ప్రాఫిట్ ఏలియా.ఏ. పి. యు. పి యఫ్. సెక్రటరీ. అమృత పూడి యెహోషువ.ఏ. పి. యు పి. యఫ్. పల్నాడు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్. రెవ : ప్రేమ సాగర్.ఏ. పి. యు. పి. యఫ్. ఎగ్జిక్యూటివ్ మె%శీ%బర్. రెవ : తురిమెళ్ళ దేవసహాయం.ఏ పి. యు. పి. యఫ్. పల్నాడు జిల్లా వినుకొండ మండల ప్రెసిడెంట్. రెవ : పల్లె పోగు ఇమ్మానియేలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చలాన్ నోటిఫికేషన్ వచ్చిందా? ఇది సైబర్ నేరంగా మారే ప్రమాదం!

క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 23 డిజిటల్ విప్లవం తర్వాత అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సేవలు పూర్తిగా ఆన్‌లైన్‌కు మారాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు వచ్చే ఈ-చలాన్లు కూడా ఇప్పుడు నేరుగా మొబైల్ ఫోన్‌కు చేరుతున్నాయి. అయితే ఇదే సౌకర్యాన్ని సైబర్ నేరగాళ్లు తమ మోసాలకు ఆయుధంగా మార్చుకుంటున్నారు. హైదరాబాద్, పూణే వంటి ప్రధాన నగరాల్లో వాహనదారుల భయాన్ని ఆసరాగా చేసుకుని 'నకిలీ ఈ-చలాన్' స్కామ్ వేగంగా విస్తరిస్తోంది. చలాన్ చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని బెదిరిస్తూ వచ్చే ఈ మెసేజ్‌లను ఓపెన్ చేస్తే, బాధితుల బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. ఈ స్కామ్‌లో భాగంగా, నేరగాళ్లు ప్రభుత్వ అధికారిక ట్రాఫిక్ చలాన్ నోటీసును పోలి ఉండే మెసేజ్‌ను మొబైల్‌కు పంపించి, మీరు సిగ్నల్ జంప్ చేశారని లేదా ఓవర్ స్పీడ్‌తో వెళ్లారని పేర్కొంటూ వెంటనే చలాన్ కట్టాలని ఒత్తిడి చేస్తారు. ఆ మెసేజ్‌కు లింక్ లేదా ఫైల్‌ను జత చేసి, ఆలస్యం చేస్తే భారీ జరిమానా పడుతుందని భయపెడతారు. భయంతో చాలామంది ఆ లింక్‌ను క్లిక్ చేయగానే లేదా ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయగానే, ఫోన్‌పై సైబర్ నేరగాళ్లకు రిమోట్ యాక్సెస్ లభిస్తుంది. సైబర్ పోలీసుల దర్యాప్తులో,పేరుతో వాట్సాప్ ద్వారా మాల్వేర్ ఫైళ్లను పంపిస్తున్నట్లు తేలింది. ఆ ఫైల్ ఇన్‌స్టాల్ అయిన వెంటనే ఫోన్‌లోని కాంటాక్ట్స్, మెసేజ్‌లు, బ్యాంకింగ్ యాప్స్, గ్యాలరీ వంటి కీలక సమాచారం హ్యాకర్లకు చేరుతుంది. బ్యాంక్ లావాదేవీల సమయంలో వచ్చే లను కూడా బాధితులకు తెలియకుండా వారు చదివేస్తారు. ఫలితంగా



నిమిషాల వ్యవధిలోనే ఖాతాలోని డబ్బు మాయమవుతుంది. ముఖ్యంగా శుక్రవారం సాయంత్రం లేదా బ్యాంక్ సెలవుల రోజుల్లోనే ఈ తరహా మెసేజ్‌లు ఎక్కువగా పంపుతారని పోలీసులు చెబుతున్నారు, ఎందుకంటే ఆ సమయంలో బ్యాంక్ హెల్ప్‌లైన్‌లు లేదా పోలీసుల సహాయం వెంటనే అందుబాటులో ఉండదు. పూణేలో ఓ వ్యక్తి రూ.5 లక్షలు, చింద్వాడ్‌లో మరో వ్యక్తి రూ.2.49 లక్షలు ఇలా కోల్పోయిన ఘటనలు ఇప్పటికే నమోదయ్యాయి. అందువల్ల ట్రాఫిక్ చలాన్ పేరుతో వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లు, లింకులు లేదా ఫైళ్లకు దూరంగా ఉండటం అత్యంత అవసరం.

# ప్రశాంతంగా ముగిసిన సర్వసభ్య సమావేశం.!!





**పెద్దవడుగూరు డిసెంబర్ 23 క్రైమ్ కౌంటర్ సిరాము రిపోర్టర్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఎంపీడీవో కార్యాలయం ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశము ఏర్పాటు చేశారు, ఈసమావేశంలో ఎంపీపీ పలు శాఖల అంశాల వారీగా అధికారులతో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ గ్రామస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచులు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. గ్రామాలలో సమస్యలు సమస్యల కారణంగా మిగిలి ఉన్నాయని సమావేశంలో తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించి ముందుకెళ్లాలని ఎంపీపీ సమావేశంలో తెలిపారు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తాసిల్దార్ ఉషారాణి ఎంపీడివో బారెన్ సాహెబ్ అగ్రికల్చర్ ఏవో మునికృష్ణ ఎంఈఓ రాముడు పలు శాఖల అధికారులతో పాటు పాటు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ పాల్గొన్నారు.

## మెదరమెట్ల హైస్కూల్లో పార్లమెంట్ ఎన్నికలు




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మేదరమెట్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం చిల్డ్రన్స్ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా బాధ్యతలు నిర్వహించి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో నిలబడిన విద్యార్థులకు తోటి విద్యార్థులు ఓట్లు వేసి పార్లమెంట్ అభ్యర్థిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం అంజనీ దేవి మాట్లాడుతూ ప్రభుత్వం చిల్డ్రన్స్ పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా విద్యార్థుల ప్రజాస్వామ్యంలో ఎన్నికల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలను ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, ప్రసాద్ లు సమిష్టిగా నిర్వహించి విజయవంతం చేశారని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించినట్లు హెచ్ ఎం అంజనీదేవి తెలియచేశారు.

## మా ఊరు హుస్సేన్ నగరం క్రిస్మస్ శుభాకాంక్షలతో మాగులూరి భానుప్రకాష్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** జననీ జన్మభూమిశ్చ.. నేను పుట్టి పెరిగింది హుస్సేన్ నగరం గ్రామంలో.. గత 20 ఏళ్లుగా ఉండేది అమెరికాలో ..విద్య, వృత్తి, ఉపాధి రీత్యా ఊరు వదిలి 30 ఏళ్ళు అవుతున్నా ప్రతి రోజూ మా గ్రామం, చిన్ననాటి స్నేహితులు, జ్ఞాపకాలు ఇలా తలచుకుంటూనే కాలం గడిచిపోతుంది. గ్రామాలలో అన్ని కులాలు, మతాలూ కలిసి మెలిసి పొలాల్లో, వ్యాపార పనులు చేసుకుంటూ, జీవనోపాధి కోసం ఆదర్శ సంఘ జీవనం సాగిస్తుంటారు. చదువుకున్నా, లేకపోయినా ఎదుటి వ్యక్తిని గౌరవించే సత్ సాంప్రదాయం గ్రామాల్లోనే అధికం. ఆర్థిక ఇబ్బందులున్నా తమ పిల్లలను చదివించుకోవాలనే తపన ప్రతి కుటుంబంలోనూ కలగటం చాలా సంతోషం. విద్య, విజ్ఞానం ప్రపంచాన్ని మనకు పరిచయం చేస్తుంది. ఉన్నత భావాలతో ఎదిగే వ్యక్తిత్వాన్ని అలవాటు చేస్తుంది. గ్రామాల నుండి వెళ్లిన ప్రతి ఒక్కరం మన గ్రామంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కోసం కనీస సహకారం అందించటం భాద్యతగా భావిస్తాను. మన మతాన్ని పాటిద్దాం.. ప్రతి మతాన్ని గౌరవిద్దాం అన్న భావన మన సాంప్రదాయం.. కరోనా సమయంలో కష్టాన్ని ఎదుర్కొన్నా, క్రిస్మస్ పండుగ జరుపుకున్నా.. మా గ్రామం, గ్రామస్తులు జీవితంలో భాగం.. ప్రతి సంవత్సరం మా గ్రామ క్రైస్తవ కుటుంబాలందరికీ స్వీట్స్ పంపించి శుభాకాంక్షలు తెలియజేయటం సంతోషం.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఆంజనేయులు .!!




**పెద్దవడుగురు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 23 రిపోర్టర్ సి. రాము :**పెద్దవడుగురు బాయ్స్ హాస్టల్ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు, విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, చట్టాలు, సైబర్ నేరాలు,గంజాయి వ్యసనాల వల్ల కలిగే నష్టాలు అనర్తలపై అవగాహన కల్పించారు. చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

# బ్యాంకులను లూటీ చేసిన 420 రఘురామరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలి

### దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జూలియన్ డిమాండ్

**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల :** బ్యాంకుల్ని లూటీ చేసిన రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించి, అరెస్టు చెయ్యాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ డిమాండ్ చేశారు. మంగళవారం చీరాలలోని దళిత మహాసభ కార్యాలయంలో జూలియన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మాల ఉద్యోగులు, అధికారులపై వేధింపులు పెరిగాయన్నారు. మాల జాతిపై ద్వేషంతోనే చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఐపీఎస్ అధికారులు సంజయ్ ను అరెస్టు, సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయించిందన్నారు. ఇటీవల పీవీ సునీల్ కుమార్ ఐపీఎస్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మీద సీబీఐ నమోదు చేసిన చీటింగ్ కేసు గురించి, రఘురామను డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తొలగించడం గురించి బహిరంగ ప్రకటన చేశారన్నారు. సునీల్ కుమార్ బహిరంగ ప్రకటన ఐపీఎస్ అధికారుల సర్వీస్ రూల్స్ కు విరుద్ధమని విమర్శలు చేయడాన్ని జూలియన్ తప్పుపట్టారు. విమర్శించేవాళ్ళ కంటే సర్వీస్ రూల్స్ గురించి సునిల్ కుమార్ కే బాగా తెలుసన్నారు. ఆత్మ గౌరవం కోసం డీజీపీ హోదా, ఉద్యోగం వదులుకోవడానికి సునీల్ కుమార్ సిద్ధపడ్డారని జూలియన్ అభిప్రాయపడ్డారు. సునీల్ కుమార్ ఐపీఎస్ ప్రకటనను దళిత మహాసభ స్వాగతిస్తుందన్నారు.

చంద్రబాబు మాల ద్వేషి అని, అందుకే మాల జాతిని అణిచివేసేందుకు విద్య , ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రభుత్వ బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వర్గీకరణ చేశామని, మాదిగలకు మేలు జరిగిందని గొప్పలు చెబుతున్న చంద్రబాబు, రాష్ట్రంలోని బ్యాక్లాగ్ పోస్టుల్ని ఎందుకు భర్తీ చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబుకు మాదిగలపై ప్రేమ ఉంటే, వెంటనే బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మాదిగలపై ప్రేమ ఉంటే మాదిగ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని జూలియన్ డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మాదిగలపై ప్రేమ ఉంటే, రాష్ట్రంలో ప్రభుత్వ మేనేజ్మెంట్




కింద జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని జూలియన్ డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మాదిగలపై ఉన్నది ప్రేమ కాదని, మాలలపై ద్వేషమన్నారు. పీవీ సునీల్ కుమార్ ఒక్కడే కాదు, ఏ ఒక్క మాల కులస్తుడు కూడా ఆత్మాభిమానం చంపుకుని ఏ నాయకుడి దగ్గర గులాంగిరీ చెయ్యరనే సత్యాన్ని చంద్రబాబు గుర్తించుకోవాలన్నారు. రాష్ట్రంలో దళిత సంక్షేమం కుంటుపడిందని, ప్రజలు గమనిస్తున్నారని, డైవర్షన్ పాలిటిక్స్ కోసం మాల జాతి అధికారుల్ని, ఉద్యోగుల్ని వేధిస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు, సస్పెన్షన్లు చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు మాలలపై ద్వేషం లేకుంటే, ఐపీఎస్ అధికారులు సంజయ్, సునీల్ కుమార్ లకు వెంటనే పోస్టింగులు ఇవ్వాలని జూలియన్ డిమాండ్ చేశారు. అలాగే రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలని జూలియన్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మల్లెల బుల్లి బాబు, మేరిగ రమేష్, సలగల కెనడీ తదితరులు ఉన్నారు.

# కోట్లకు పడగలు

**క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 23** సూపర్ బజార్ కార్యాలయం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ మోహన్‌రావు, మరో ఇద్దరు సిబ్బంది ఇళ్లలో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. గత నెల 5, 6 తేదీల్లో ఏసీబీ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. అప్పుడు సూపర్ బజార్, మధురవాడ, పెదగంట్యాడ కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. ఆ సమయంలో సూపర్ బజార్ కార్యాలయంలో రూ.10 వేల నగదు లభ్యమైంది. అది ఎవరిది, ఎక్కడి నుంచి వచ్చిందనే ఆధారాలు లభించలేదు. మిగిలిన కార్యాలయాల్లో ఏమి దొరికిందో ఏసీబీ వెల్లడించలేదు. దాదాపు 45 రోజులు కావడంతో వాటిని అంతా మరిచిపోయారు. ఇప్పుడు ఏసీబీ అధికారులు విశాఖతో పాటు భోగాపురం, ఇంకా రాష్ట్రంలో మరికొన్ని కార్యాలయాలకు సంబంధించిన సిబ్బంది ఇళ్లలో మంగళవారం సోదాలు చేపట్టారు. సూపర్ బజారు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ సుధారాణి, అటెండర్ ఆనంద్‌కుమార్ ఇళ్లలో సోదాలు జరిగాయి. మోహన్‌రావు రామ్‌నగర్‌లోని శారదా టవర్స్‌లో ఉంటున్నారు. ఆయన ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించిన పత్రాలు గుర్తించినట్టు ఏసీబీ అధికారులు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా నగదు, బంగారు ఆభరణాలు, వాహనాలు ఉన్నాయని, వాటిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కేర్ ఆస్పత్రి సమీపాన ఉంటున్న జూనియర్ అసిస్టెంట్ సుధారాణి, పూర్ణామార్కెట్ ప్రాంతంలో ఉంటున్న అటెండర్ ఆనంద్‌కుమార్ ఇళ్లలో చెరో కోటి రూపాయల విలువైన ఆస్తులు గుర్తించినట్టు ప్రకటించారు. వీటిపై విచారణ కొనసాగుతుందని ప్రకటించారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com